
కృష్ణకాలనీ : భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న శ్రేణులు


గణపురం : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మల్హర్ : హనుమాన్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మహాదేవపూర్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# జననేత జన్మదిన వేడుకలు

- ఊరూరా, వాడవాడలా కేసీఆర్ పుట్టిన రోజు సంబురాలు
- కేక్‌లు కట్ చేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- పలు చోట్ల మొక్కలు నాటిన నాయకులు
- రక్తదాన శిబిరాలు, అన్నదానాల ఏర్పాటు
- పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్న అభిమానులు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను ములుగు, భూపాలపల్లి జిల్లాల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా, వాడవాడలా బీఆర్ఎస్ శ్రేణులు కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పలు చోట్ల మొక్కలు నాటారు. అలాగే, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దవాఖానలు, ఆశ్రమాల్లో పండ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయాల్లో పూజలు చేశారు. కూడళ్ల వద్ద పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కేసీఆర్ కారణజన్ముడని, ఆయనతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్


ములుగురూరల్ : మదనపల్లి గ్రామంలో వ్యవసాయ కూలీలతో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి


రేగొండ : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


టేకుమట్ల : కేసీఆర్ జన్మదిన వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


మొగుళ్లపల్లి : జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


పలిమెల : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కాటారం : అంబేద్కర్ కూడలిలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు


చిట్యాల : సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు


భూపాలపల్లి రూరల్ : వేడుకలు జరుపుకుంటున్న టీబీజీకేఎస్ నాయకులు


మహాముత్తారం : కేక్ కట్ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్


ఏటూరునాగారం : రక్తదానం చేస్తున్న నాయకుడు తుమ్మ మల్లారెడ్డి


మంగపేట : మల్లూరు ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


గోవిందరావుపేట : చల్వాయిలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్, బీఆర్ఎస్ నాయకులు


వాజేడు : రామకృష్ణారెడ్డికి కేక్ తినిపిస్తున్న మాజీ ఎంపీపీ గొంది స్వరూప



వెంకటాపురం(నూగూరు) : మహితాపురంలో అరటిపండ్లతో కేసీఆర్ పేరును ఏర్పాటు చేసి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మహిళలు


వెంకటాపూర్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తాడ్వాయి : కేక్ కట్ చేస్తున్న రాజేందర్


కన్నాయిగూడెం : తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I **THOUTAM BHAGYALAKSHMI** (Old Name) H.No. 2-10-206, Kummariwada, Near Pingili College, Waddepally, Hanumakonda Dist. T.G., have changed my name from THOUTAM BHAGYALAKSHMI to **THOUTAM BHAGYA LAXMI** (New Name) W/o **THOUTAM RAMBABU.**

NTW-6555

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## లారీ, బైక్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

తాడ్వాయి/ఏటూరునాగారం, ఫిబ్రవరి 17 : లారీ, బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడికి తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రం శివారులో సోమవారం రాత్రి జరిగింది. ఏటూరునాగారానికి చెందిన పండుగ సునీల్ మిషన్ భగీరథలో ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. పని నిమిత్తం తాడ్వాయికి వచ్చి తిరిగి బైక్‌పై ఏటూరునాగారం వెళ్తున్న క్రమంలో ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీంతో అతడి తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 ద్వారా ఏటూరునాగారం దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు.


రోడ్డుపై తీవ్రంగా గాయపడిన దుప్పి

## వాహనం ఢీకొని చుక్కల దుప్పి మృతి

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవరి 17 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ చుక్కల దుప్పి మృతిచెందిన ఘటన మహదేవపూర్ –కాళేశ్వరం ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగింది. ప్రధాన రహదారిపై ఓ వాహనం దుప్పిని ఢీకొట్టడంతో త్రీవగాయాలై కొన ఊపిరితో కొట్టామిట్టాడుతుండగా అటుగా వెళ్తున్న వాహనదారులు గమనించి అటవిశాఖ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని కొన ఊపిరితో ఉన్న దుప్పిని వాహనంలో తీసుకొస్తుండగా మధ్యలో మృతి చెందినట్లు ఎఫ్ఆర్‌వో రవి తెలిపారు. రాత్రి వేళల్లో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# కేసీఆర్ పేరు తుడిచేయడం ఎవరి తరం కాదు

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

ములుగు, ఫిబ్రవరి17, (నమస్తే తెలంగాణ) : కేసీఆర్ పేరును తుడిచివేయడం ఎవరి తరం కాదని, కేసీఆర్ అంటే తెలంగాణ స్పష్టి అని, ఆయనే తెలంగాణకు శ్రీరామరక్ష అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ అన్నారు. కేసీఆర్ 71వ పుట్టిన రోజు సందర్భంగా కల్యాణలక్ష్మి పథకం రూపకల్పనకు కారణమైన ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని భాగ్యతండాలో వేడుకలను బీఆర్ఎస్ జిల్లా జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్, నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో సోమవారం చేపట్టారు. కల్యాణలక్ష్మి పథకం రూపకల్పనకు ఆద్యులైన కీమానాయక్ దంపతులతో పాటు ఆయన కుమార్తె కల్పన దంపతులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే, గ్రామంలోని మహిళలందరికీ చీరెలను అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి సుమారు 13.50లక్షల మంది ఆడబిడ్డలకు పెండ్లి చేశారన్నారు. కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం పెండ్లి సమయంలో కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లంపల్లి, ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, సానికొమ్ము రమేశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, నాయకులు మస్రగాని వినయ్‌కుమారు, కాకులమర్రి ప్రదీప్‌రావు, చంద కుమార్, మాచర్ల ప్రభాకర్, భిక్షపతి, కోగిల మహేశ్, భూక్యా జంపన్న, మునుకుంట్ల సంతోశ్, నాజర్‌ఖాన్, లాలు, పాపపవన్‌కుమార్, చాంద్‌పాష, స్వరూప పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మీ పథకానికి కారకులైన కల్పన దంపతులకు దుస్తులు అందజేస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, నాగజ్యోతి

## అడవిలో విద్యుత్ ఉచ్చులు పెట్టొద్దు

కాటారం, ఫిబ్రవరి 17 : వన్యప్రాణుల నుంచి రక్షణ కోసం అటవీ ప్రాంతాల్లో విద్యుత్ ఉచ్చులు పెట్టవద్దని భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి తెలిపారు. కాటారం మండలంలో కొద్ది రోజులుగా పెద్దపులి సంచారం నేపథ్యంలో సోమవారం కాటారం, నస్తూరుపల్లి, ఆదివారంపేట శివారు అటవీ ప్రాంతంలోని వాగులు, కుంటలను ఆయన పరిశీలించారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కదలికలను అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పులి సంచారంపై సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని, రైతులు పొలాలు, వాగుల సమీపంలో విద్యుత్ ఉచ్చులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట కాటారం రేంజ్ అధికారి స్వాతి, డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్ నాయక్, బీట్ అధికారి సంజీవ్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ
- చిన్నబోయనపల్లిలో చెక్‌పోస్టు ఏర్పాటు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 17 : ఇసుక తరలింపులో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఇందులో భాగంగా చిన్నబోయినపల్లిలో ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, మండలంలోని చిన్నబోయినపల్లిలో సోమవారం రాత్రి విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సీసీఎస్ సీఐ రమేశ్, స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక జంపన్నవాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు.

**ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**

వాజేడు/వెంకటాపూర్/వెంకటాపురం(నూగూరు) : అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం పేరూరు పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ కథనం ప్రకారం.. మండలంలోని పేరూరు, రాంపూర్, భీమారం ఇసుక లోడింగ్ ప్రాంతాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా తూనూరి చంటి, దాసరి రామయ్య, కాకర్లపూడి ప్రవీణ్ తమ ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ పట్టుబడ్డారు. దీంతో వారిని పట్టుకొని, మూడు ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. అలాగే, వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ పరిధిలో రహదారిపై ఇసుక లారీలను ఎస్సై సతీశ్ తనిఖీ చేశారు. డీడీలు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ములుగు వైపు ఇసుక ఓవర్ లోడ్‌తో వస్తున్న రెండు లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు వెంకటాపురం(నూగూరు) ఎస్సై కొప్పుల తిరుపతిరావు సోమవారం తెలిపారు.

## ఘనంగా ములుగు జిల్లా ఆవిర్భావ వేడుకలు

ములుగురూరల్, ఫిబ్రవరి17 : ములుగు జిల్లా ఆవిర్భావ వేడుకలను సోమవారం జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ మేరకు ఆయన కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పోరాటాల ద్వారా ఏర్పాటు చేసుకున్న జిల్లా ప్రస్తుతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు నూనె శ్రీనివాస్, సతీశ్, రమేశ్, సంజీవ, రవిపాల్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కృష్ణ కాలనీ, ఫిబ్రవరి 17 : సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నందున మంగళవారం భూపాలపల్లి కేటీకే- 5 ఇంక్లైన్ కమాన్ నుంచి కలెక్టర్ ఆఫీస్ మధ్యలో ఉన్న ప్రాంతాల్లో ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేయనున్నట్లు భూపాలపల్లి టౌన్ ఏఈ కే విశ్వాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కాళేశ్వరం చికెన్ సెంటర్‌లో కోళ్లు చోరి

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవరి 17 : కాళేశ్వరంలోని ఓ చికెన్ సెంటర్‌లో కోళ్లు చోరికి గురయ్యాయి. బాధితుడి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సయ్యద్ సమద్ కొంత కాలంగా చికెన్ సెంటర్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చికెన్ సెంటర్‌కు వేసి ఉన్న తాళం పగలకొట్టి సుమారు పది కోళ్లను అపహరించారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు. ఇదిలా ఉంటే ఇటీవల సమీపంలోని ఇప్పలబోరు కాలనీలో ఓ ఇంటి తాళం పగలకొట్టి రూ.పది వేల నదుగు అపహరించిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం మరో దొంగతనం జరుగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## న్యాయసేవలను వినియోగించుకోవాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 17: జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సంస్థ చైర్మన్ పీ నారాయణ బాబు సూచించారు. లీగల్ అవేర్నెస్ కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన మొబైల్ వ్యాన్‌ను సోమవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణబాబు మాట్లాడుతూ అర్హులైన వారికి ఉచిత న్యాయ సాయం అందించడానికి న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తున్నదన్నారు. మార్చి 8న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రారావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, అనితావాణి, మెరుగు రవీందర్, అక్షయ, జీ ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.